క్లుప్తంగా

వలంటీర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

టెక్కలి: మండలంలో పలు చోట్లు ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ఎంపీడీఓ సీహెచ్.లక్ష్మీబాయి సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. టెక్కలి గ్రామ సచివాలయం-1 పరిధిలో క్లస్టర్ 36లో ఎస్సీ రిజర్వేషన్, బూరగాం క్లస్టర్-7లో బీసీ రిజ్వరేషన్, నరసింగపల్లి క్లస్టర్-9లో బీసీ మహిళా రిజర్వేషన్, మేఘవరం క్లస్టర్ -10లో ఎస్టీ మహిళా రిజర్వేషన్, తెలినీలాపురం క్లస్టర్ -14లో బీసీరిజర్వేషన్ ప్రాతిపదికన భర్తీ చేయ నున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 7లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్సీ దువ్వాడకు సత్కారం



దువ్వాడను శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

టెక్కలి: ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను సోమ వారం టెక్కలిలో పలువురు వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సన్మానించారు. ఇటీవల శాసనమండలి ప్రివిలైజేషన్ కమిటీ సభ్యునిగా దువ్వాడను నియ మించడంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల సుజాత, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి.వైకుంఠరావు, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకురావాలి



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

టెక్కలి: రక్తదానంపై ఎటువంటి అపోహలు లేకుండా యువత ముందుకు రావాలని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం కళాశాల ఆవరణలో జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 25 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, ఉపన్యాసకులు వి.ల్యూక్‌పాల్, కె.గొల్ల, జగన్నాథ్ బిషోయ్, ఎ.రామారావు, కోటేశ్వరరావు, లీలా పద్మజ, ఝాన్సీరాణి, కసవయ్య పాల్గొన్నారు.

వజ్జకు సత్కారం



వజ్జ మృత్యుంజయరావును సత్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కంచిలి: వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునిగా మరోసారి ఎంపికైన వజ్జ మృత్యుంజయరావును ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి సోమవారం అంపురంలో సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, సీనియర్ నేతలు ఇప్పిలి కృష్ణారావు, లడ్డుకేశవపాత్రో తదితరులు పాల్గొన్నారు.

పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు



కొళిగాంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ బోర పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: పల్లెలే దేశానికి పట్టుగొమ్మలని, వాటిని అభివృద్ధి చేయడమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. సోమవారం కొళిగాం గ్రామ పంచాయతీలో జెడ్పీ నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ మండలా, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, లోపింటి దీనబందురెడ్డి, గండూ మహాపాత్రో, కొల్ల కాళిదాసు, కృష్ణఫ మండలా, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రాధాన్యం



సామాజిక భవనాన్ని పున:ప్రారంభిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

కంచిలి: గ్రామాల్లో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. కొత్తంపురంలో మండల పరిషత్ సాధారణ నిధులు రూ.3లక్షలతో అభివృద్ధి చేసిన సామాజిక భవనాన్ని సోమవారం పున:ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, సర్పంచ్ మద్ది మోహిని, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల పార్టీ నేత ఇప్పిలి కృష్ణారావు, దుర్గాసి ధర్మారావు, కొణపల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత.. స్ఫూర్తి ప్రదాత

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్యోద్యమ సాధనలో బాపూ పోరాటం, కృషిని కొనియాడారు. మహాత్ముడిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం: గాంధీపార్కులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



నందిగాం: మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పేరాడ తిలక్, ఎంపీపీ శ్రీరామ్మూర్తి తదితరులు



టెక్కలి: మేజర్ పంచాయతీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ, సర్పంచ్ సుజాత, మంజు తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, నర్తు నరేంద్ర



కవిటి: మహాత్ముని చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ



మందస: పెన్షనర్ల సంఘ భవనంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి హైస్కూల్ ఆవరణలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న హెచ్ఎం గోవిందరావు



కవిటి: కొత్తపాలెం కేజీబీవీలో గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న బాలికలు



వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవులో మహాత్ముడికి నివాళులు



సోంపేట: గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సంతబొమ్మాళి: నౌపడలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ఇచ్ఛాపురం: ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు



పలాస: బ్రాహ్మణతర్లాలో గాంధీ విగ్రహానికి పూలమాలవేస్తున్న సర్పంచ్ బాదాన పుష్ప



సోంపేట: పలాసపురం గ్రామంలో గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీటీసీ తడక యశోద, సర్పంచ్ తడక జోగారావు



పలాస లయన్స్‌క్లబ్ హాలులో గాంధీ, శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న సభ్యులు



ఇచ్ఛాపురం రూరల్: కొళిగాంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ బోర పుష్ప



కంచిలి: చౌత్రాయిపురం పాఠశాలలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ డొక్కరి బ్రహ్మానందం



టెక్కలి: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అట్ల సరోజనమ్మ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: కంబిరిగాం గ్రామంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న రైతులు



కోటబొమ్మాళి: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ వెంకటరమణారావు తదితరులు



కంచిలి: కొత్తంపురంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తం

టెక్కలి: విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సిబ్బంది, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ టెక్కలి ఈఈ జి.శంకర్‌రావు సూచించారు. విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం టెక్కలిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌సీ లేకుండా విద్యుత్ పనులు చేపట్టకూడదని, ఎర్త్ రాడ్స్ లేకుండా లైన్‌ను చేతితో తాకవద్దని, పంట పొలాలకు అనధికార విద్యుత్ కంచెలు లేకుండా చూడాలని, ఎక్కడైనా ప్రమాదకరంగా విద్యుత్ లైన్లు కనిపిస్తే తక్షణమే 1912 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో డీఈ ఎస్.శ్రీనివాసరావు, జేఈ వెంకటరమణ, ఆశారాణి, సిబ్బంది లోకేశ్వరరావు, బెండి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

కాశీబుగ్గ: పలాస ఈఆర్ఓ కార్యాలయం నుంచి కాశీబుగ్గ వరకు విద్యుత్ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఐ.కృష్ణమూర్తి, కాశీబుగ్గ ఏఈ నాగభూషణరావు, లయన్ ఇన్‌స్పెక్టర్ గార రాజారావు, గిరీశ్వరరావు, లైన్‌మేన్‌లు హరిబాబు, గంగాధర్ పాల్గొన్నారు.

వాడవాడలా స్వచ్ఛభారత్



ఇచ్ఛాపురం: స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న న్యాయమూర్తి, న్యాయవాదులు

ఇచ్ఛాపురం: గాంధీ జయంతి సందర్భంగా ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో స్వచ్ఛతా హీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్జి పి.పరేష్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.దేవరాజు, న్యాయవాదులు రమణయ్య, డి.కృష్ణమూర్తిరెడ్డి, రాంబాబు, సీతయ్యరెడ్డి, భగవాన్‌దాస్, రంగారావు, ప్రహ్లాదరెడ్డి, నారాయణ సాహు, పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: గాంధీ జయంతి నాడు పింఛన్ అందిన సందర్భంగా కొళిగాంకి చెందిన పలువురు లబ్ధిదారులు సోమవారం చీపురు పట్టా రు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సర్పంచ్ సంతోష్ మండలా ఆధ్వర్యంలో ఆలయాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు.



ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్న లబ్ధిదారులు



కంచిలి: శ్రమదానం నిర్వహిస్తున్న దృశ్యం

కంచిలి: గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రం కంచిలిలో సోమవారం 'ట్రూ హ్యాండ్స్ ఫౌండేషన్', ఉద్దానం సేవాసమితిల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎస్.బాలరాజు, వైద్యులు కె.అప్పలరాజు, ఎస్.కృష్ణంరాజు, సభ్యులు గుడియా కామేష్, రుషి, అనిల్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పథకాల లబ్ధిని వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్

సోంపేట: నవరత్నాల పథకాలను అర్హులందరికీ అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. గొల్లూరు పంచాయతీలో సోమవారం గడప గడపకు మనప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, కంచిలి ఎంపీపీ పైలదేవదాస్‌రెడ్డి, గొల్లూరు సర్పంచ్ పిన్నింటి ఈశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, ఎంపీటీసీ ఝాన్సీ, పార్టీ నాయకులు బైపల్లి రామారావు, శిలగాన భాస్కరరావు, ఉగ్రపల్లి తిరుపతి, వెదుల్ల జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల ఔదార్యం

ఇచ్ఛాపురం రూరల్: దొంకూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రమేష్ రాళో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తోటి డ్రైవర్లు ఔదార్యం కనబరిచారు. సోమవారం జరిగిన దహన సంస్కారాలకు తమవంతుగా కవిటి దేవీ చింతామణి ఆటో యూనియన్ సభ్యులు రూ.ఐదు వేలు అందజేశారు.

సామాజిక భవనం మంజూరు చేయాలి



జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, సాయిరాజ్‌లను కలిసిన శిష్టకరణం సంఘం ప్రతినిధులు

ఇచ్ఛాపురం: నియోజకవర్గంలోని శిష్టకరణాలకు సామాజిక భవన నిర్మించాలని సంఘ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో శిష్టకరణ సేవాసంఘం అధ్యక్షుడు కోటేశ్వరరావు, కల్లేపల్లి శ్రీనివాసరావు, కె.ప్రసాద్, సదాశివుని శ్రీనివాసరావు, ప్రతినిధులు ప్రకాశరావు పట్నాయక్, రమేష్, దుర్గాప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడు ద్రావణం తయారీపై అవగాహన



తయారీని వివరిస్తున్న ప్రకృతి వ్యవసాయం సిబ్బంది

కంచిలి: అంపురం గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానంతో జిల్లేడు ద్రావణం తయారీని మండల యాంకర్ టి.శివానందం అవగాహన కల్పించారు. ప్రయోగాత్మకంగా ద్రావణం తయారు చేసి చూపించారు. దీనిని పంటలో వినియోగించడం వల్ల తెగుళ్లు, పురుగులు నాశనమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీలు మీనా, రేవతి, భవాని, రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో గాంధీ జయంతి సందర్భంగా సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సత్కరించారు. లయన్స్‌క్లబ్, మున్సిపల్ అధికారులు, విద్యాసంస్థల్లోనూ కార్యక్రమాలు నిర్వహించారు.



పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు, నాయకులు

సంక్షిప్తంగా..

సత్యరాజ్ ఎంపికపై హర్షం

కోటబొమ్మాళి: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్‌గా నూక సత్యరాజ్‌ను పార్టీ కేంద్ర కార్యాలయం ఎంపిక చేయడంపై పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, సర్పంచ్‌లు సనపల కృష్ణమూర్తి, సుంకరి జనార్దన, పూజారి లక్ష్మణరావు, మూల చంద్రంబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

లాల్‌బహదూర్ శాస్త్రి ఆదర్శప్రాయుడు



శాస్త్రి విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ వరప్రసాద్

కవిటి: భారతమాజీ ప్రధాని దివంగత లాల్ బహదూర్‌శాస్త్రి వ్యక్తిత్వం యువతకు ఆదర్శ ప్రాయమైనదని జగతి సర్పంచ్ పూడి వరప్రసాదరావు అన్నారు. సోమవారం శాస్త్రి జయంతి వేడుకలు జగతి జెడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మూగజీవిని రక్షించారు



ఆవును కాపాడుతున్న స్థానికులు

కాశీబుగ్గ: పలాస ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలో కాలువలో ప్రమాదవశాత్తు ఆవు జారిపడిపోయింది. ఇరుక్కుపోవడంతో ప్రాణాలు పోయే పరిస్థితి రావడంతో స్థానికులు సకాలంలో స్పందించి ఆవును కాపాడే ప్రయత్నం చేశారు. జేసీబీ సాయంతో అతికష్టమ్మీద బయటకు తీసుకొచ్చారు. 20వ వార్డు కౌన్సిలర్ అంబటి ఆనందరావు, గోసంరక్షణ సంస్థ లక్కోజు ధర్మారావు, హరికృష్ణ, శ్రీను, బాబా, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

శౌర్య జాగరణ యాత్ర ప్రారంభం

కాశీబుగ్గ: విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో చేపట్టిన శౌర్య జాగరణ యాత్ర సోమవారం పలాస నియోజకవర్గం చేరుకుంది. అయోధ్యలో శ్రీరామజన్మభూమి ఆలయ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ఈ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా పలాస వైశ్యసంఘ మహిళలు కోలాట ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.



యాత్రకు స్వాగతం పలుకుతున్న పలాస వైశ్య సంఘ మహిళా సభ్యులు

పారదర్శకంగా ఉపాధి పనులు



గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీఓ ధనుంజయ

కంచిలి: పారదర్శకంగా ఉపాధి పనుల్ని చేపడుతున్నట్లు ఏపీఓ గణ్యా ధనుంజయ అన్నారు. గొల్లకంచిలిలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. గత ఏడాది, రానున్న ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లండ లక్ష్మి, సెక్రటరీ అప్పలనాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటరమణ, అరుణ్, వంశీ, మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు కె.గిరి, ఎస్.మోహన్‌రావు పాల్గొన్నారు.

నేడు బొడ్డపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష

పలాస: మండలంలోని బొడ్డపాడులో మంగళవారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు. నిపుణులైన వైద్యులు హాజరై అన్ని రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు సరఫరా చేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచి గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని కొళిగాం పీహెచ్‌సీ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వై.కల్యాణి తెలిపారు. తేలుకుంచి కమ్యూనిటీ భవనం వద్ద శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నామని, సచివాలయ పరిసర ప్రాంతవాసులు సద్వినియోగపరచుకోవాలని కోరారు.